## రిజర్వేషన్ మళ్లీ వస్తుందో.. రాదో
### ఆశావహుల్లో ఆందోళన

**రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడంతో వాటిపై ఆశలు పెట్టుకున్న రాజకీయ పార్టీల స్థానిక నేతలు డీలా పడ్డారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్సాహంగా ఎన్నికలకు వెళ్లడం..ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ఖరారు చేయడం చకచకా జరిగిపోయాయి. రిజర్వేషన్ల కేటాయింపు తర్వాత కొంతమంది తమకు ఛాన్స్ వచ్చిందని హర్షం వ్యక్తం చేయగా.. కోటా అంచనాలు తారుమారైన చోట ఆయా వర్గాల నుంచి నిరాశ వ్యక్తం అయింది. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడంతో ఆశా వహులు డీలా పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ విడుదల చేసిన షెడ్యూల్ అధికార యంత్రాంగం రిజర్వేషన్లు ఖరారు చేసింది. జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు ఖరారు చేసిన రిజర్వేషన్లు ఉన్న అభ్యర్థులు పోటీకి సన్నద్ధం అయ్యారు.ఆ దిశగా ఓటర్లను ఆకర్షించుకునేందుకు దావత్లు ఏర్పాటు చేసుకున్నారు.కాగా గురువారం హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్లు తిరిగి తమకు అనుకూలంగా వస్తాయో రావోనని ఆందోళనలో అభ్యర్థులు ఉన్నారు. ఇప్పటికే మొదటి విడత ఎన్నికలు జరిగే మండలాల్లో అభ్యర్థులు ఎన్నికల నిర్వహణ ఖర్చులను సమకూర్చుకున్నారు.కొంత మంది ఎన్నికల నిర్వహణ ఖర్చుల కోసం కొత్త ఖాతాలను ఓపెన్ చేసుకున్నారు. ఆయా పార్టీల అధిష్టానం గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురు చూసిన ఆశావహులు హైకోర్టు ఇచ్చిన తీర్పుతో కంగుతిన్నారు. ప్రముఖంగా బీసీ వర్గాలకు చెందిన అభ్యర్థులు తమకు వచ్చిన రిజర్వేషన్లు తగ్గినట్లయితే ఎలా అని భవిష్యత్ కార్యాచరణపై సమాలోచనలో పడ్డారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి సారించండి 3
షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశం

ఘనంగా మెడిసిటి వైద్య కళాశాల స్నాతకోత్సవం 3

# పాపాలు



- కోస్గి నుంచి కల్తీపాలు రవాణా
- చిక్కగా, ఎక్కువ రోజులు నిల్వ ఉండటానికి కెమికల్స్ మిక్సింగ్
- కోస్గి రైతుల వద్ద లీటరు 80కి కొని రూ.60కే విక్రయం
- విషపూరితమైన రసాయనాలతో వినియోగదారుల ఆరోగ్యానికి తూట్లు
- తాండూరులో బడా వ్యాపారుల దందా
- డిఎస్‌పి దృష్టికి స్థానికుల ఫిర్యాదు
- కళ్లు తెరవని ప్రజారోగ్యశాఖ

**సగానికి సగం నీళ్లే !**

కోస్గి నుంచి వచ్చే పాలకు.. తాండూరు ప్రాంత పాడి పశువులు ఉత్పత్తి చేసే పాల ధరలు, నాణ్యతలో వ్యత్యాసం కనిపిస్తోంది. తాండూరు పరిసరాలలో పాడి పరిశ్రమ ద్వారా సరఫరా అవుతున్న పాలలో వెన్న శాతం 5.90 నుంచి 8 శాతం వరకు ఉండగా ఒక్క శాతం మాత్రమే నీరు కలుస్తోందని స్థానికులు తెలిపారు. అది కూడా గేదె శరీరాలలో ఉంటే నీటి శాతమే పాలలో కలిసి వస్తుందని చెబుతున్నారు. అంటే 100 లీటర్ల పాలలో ఒక్కశాతమే నీరు కలుస్తోంది. అదే కోస్గి నుంచి వచ్చే పాలలో 2.90 శాతమే వెన్న ఉంటోందని పాల పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. 49.4 శాతం నీరు కలుపుతున్నట్లు పరీక్షల్లో నిర్ధారణ అవుతోందన్నారు. అంటే సగానికి సగం నీరు కలిపిన పాలు తాండూరు మార్కెట్లో విక్రయిస్తున్నారని మండిపడుతున్నారు.



2.9 ఉన్న కోస్గి పాల వెన్నశాతం



5.9 శాతం ఉన్న తాండూరు పాలు

**(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)**
పాలు ఆరోగ్యానికి పోషకాహారం. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పాలు తాగుతుంటారు. టీ, కాఫీ, వంటల్లో ఇలా ప్రతి రోజూ పాలను వాడుతూనే ఉం టాం. ఎముకల బలం కోసం చిన్న పిల్ల లకు ఆ పాలును మరగించి ఇస్తాం. దీంతో, పాలకు మార్కెట్లో సూపర్ డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌ను ఆసరా చేసుకుని కల్తీ రాయు ళ్లు రెచ్చిపోతు న్నారు. కొంత కాలంగా తాండూరు పట్టణంలో కల్తీ పాల విక్ర యాలు జరుగు తున్నట్లు తెలుస్తోంది. వీటిని మహబూబ్ నగర్ జిల్లా కోస్గి నుంచి తాండూరుకు రవాణా చేస్తున్నారని పాడి రైతులు చెబు తున్నారు. ఇదే విషయమై రెండు వారాల క్రితం పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయినా కోస్గి నుం చి పాల దందా నిరాటంకంగా సాగుతోంది. పాల కల్తీ అంశమై తేల్చాల్సి న సంబంధిత శాఖ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని స్థానికులు మండిపడుతున్నారు. పాల కల్తీ విషయంలో ప్రజలకు వస్తున్న అనుమా నాలను నివృత్తం చేయాల్సి న బాధ్యత వారిపై ఉందని డిమాండ్ చేస్తున్నారు.

**దారుణాలపై నిగ్గుతేల్చాలి**

గేదె పాలలో ఫ్యాట్ కనీసం 5 శాతం కంటే ఎక్కువ ఉండాలన్న ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని పేర్కొంటున్నారు. ఆవు పాలలో 3 శాతం నుంచి ఎక్కువ ఉండాలన్న నిబంధనలు ఉన్నాయి. ఈ వ్యత్యాసంపై అధికారులు సునిశిత పరిశీలన జరిపితే నిజానిజాలు నిగ్గుతేలతాయని చెబుతున్నారు. ఏదైనా కల్తీ పదార్థాలు కలిపితే ప్రజల ఆరోగ్యంపై పెను ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారులు తమ బాధ్య తలను సమర్థవంతంగా నిర్వహించకపోవడం వల్ల ప్రమాదకరమైన పరిస్థితులు ఎదురు వుతన్నాయి. ఇప్పటికే చాలామంది వివధ దీర్ఘకాలిక రోగాలతో సతమతం అవుతున్నారని వివరించారు. స్వచ్ఛమైన పాలు సరఫరా చేసే దిశగా అధికారుల చర్యలు ఉండాలని డిమాండ్ చేస్తున్నారు.

**దందా ఇలా!**

కోస్గి పాలను కొనుగోలు చేసేందుకు కొన్ని సెంటర్లు తాండూరులో విక్రయకేంద్రాలు వెలిశాయి. కొంతమంది స్థానికేతరులు కూడా సెంటర్లు నడుపుతున్నారు. ఆ పాల సెంటర్ల నిర్వాహకులు తాండూరు ప్రాంత రైతుల నుంచి పాలు కొనుగోలు చేసేందుకు ఏ మాత్రం అంగీకరించడం లేదు. కోస్గి నుంచి వచ్చే పాలు లీటరు ధర రూ.52 మాత్రమే. అయితే, అక్కడ రైతుల నుంచి సదరు బడా వ్యాపారులు లీటరుకు రూ.70 నుంచి 80 రూపాయల మేరకు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. అంటే వారు విక్రయించే ధర కంటే లీటరుపై అదనంగా 20 నుంచి 28 రూపాయలు వెచ్చిస్తున్నారు. మరి తాండూరు తక్కువ ధరలకు పాలను ఎందుకు విక్రయిస్తున్నారన్నదే సందేహాస్పదంగా మారింది. ఆ పాలను సెంటర్ల నిర్వాహకులు లీటరుకు రూ.60 నిర్ణయించి విక్రయిస్తున్నారు.

అవి ఎప్పుడూ చల్లగానే ఉండటమే కాకుండా.. మూడు రోజుల వరకు నిల్వ ఉంటాయని చెబుతున్నారు. నాణ్యమైన పాలు వేడి చేయకుంటే కేవలం 4 గంటలకే పాడై పోతాయని తెలిపారు. వాటి కాలపరిమితి కేవలం ఒక్కరోజు మాత్రమే. అదే ప్యాకెట్ పాలు, ఇతర ప్రాంతాల పాలు రెండు, మూడు రోజుల పాటు నిల్వ చేయవచ్చని పేర్కొంటున్నారు.

**నిత్యం కష్టం చేసే రైతులకు మిగిలేది అంతంతమే!**

నిత్యం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ పాడి పరిశ్రమ నడుపుతున్న తమ కష్టాలు అన్నీ ఇన్ని కావని పాడి రైతులు చెబుతున్నారు. హర్యానా నుంచి ఒక్కో గేదె కొనుగోలు చేయాలంటే రూ.లక్ష వరకు వ్యయం అవుతుందని... ఒక్క గేదెకు నెలసరి రూ.15 వేల వరకు ఖర్చు అవుతుందని ఒక రైతు వెల్లడించారు. దాణా, పత్తి పిండి, గోధమ పొట్లు, తౌడు వంటి పదార్థాలకు ఖర్చు చేసి గేదెలను మేపుతున్నామని.. గేదె నిత్యం ఆరు నుంచి 8 లీటర్ల వరకు పాలు ఇస్తుందని వివరించారు. ఇంత చాకిరీ.. ఖర్చు భరించినా.. ప్రతి గేదెపై నెలకు రూ.3 వేల కంటే ఎక్కువ లాభాలు రావడం లేదని వాపోయాడు. మరోవైపు పాడి గేదెలు ఏడాది పొడవునా పాలు ఉత్పత్తి చేయలేవని.. ఐదారు నెలలు మాత్రమే సరిగ్గా పాలు ఉత్పత్తి చేస్తాయని తెలిపారు. మిగిలిన నెలల్లో తక్కువ పాలు వస్తుంటాయన్నారు. కానీ కోస్గి నుంచి వచ్చే పాలు మాత్రం నెలల తరబడి అంతే సామర్థ్యంతో రవాణా అవుతుండటం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు.

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కల్తీ నుంచి ప్రజలను కాపాడటమే కాకుండా చిక్కుల్లో ఉన్న స్థానిక పాడి రైతులకు న్యాయం చేయాలని అంటున్నారు. కోస్గి నుంచి వస్తున్న పాలపై అనుమానాలు వచ్చిన పాడిరైతులు రెండు వారాల క్రితం వ్యాన్లను అడ్డుకునే యత్నం చేశారు. తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి ముందు తమ గోడు వినిపించారు.

సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళతామని ఆయన హామీ ఇవ్వడంతో పాడి రైతులు శాంతించారు. కానీ ఇప్పటివరకు సంబంధిత అధికారులు జాడ మాత్రం కనిపించడం లేదు.

**ప్రమాదంలో ప్రజారోగ్యం**

పాలు చిక్కగా, ఎక్కువ రోజులు నిల్వ ఉండటానికి బోరిక్ యాసిడ్, క్లోరిన్, అమ్మోనియం సల్ఫేట్ వంటి కెమికల్స్ కలుపుతున్నారు. ఇవే కాకుండా.. బెంజాయిక్ యాసిడ్, కాస్టిక్ సోడా, హైడ్రోజన్ పెరాక్సైడ్, సాలిసిలిక్ యాసిడ్ వంటి డేంజర్ రసాయనాలు మిక్స్ చేస్తున్నారు. ఈ రసాయనాలు ఉన్న.. కల్తీ పాలను తాగడం వల్ల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



మహేశ్వరంలో రోడ్డు పక్కన చెత్తాచెదారం దృశ్యం

# ఎక్కడి సమస్యలు అక్కడే

- పంచాయతీల్లో కానరాని స్పెషల్ ఆఫీసర్లు
- ఇష్టారాజ్యంగా కార్యదర్శులు
- కనీస అవసరాలకు దిక్కులేక అల్లాడుతున్న జనం
- క్షీణించిన పారిశుద్ధ్యంతో ప్రబలుతున్న అంటువ్యాధులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబరు 10 ప్రభాతవార్త :** ఎంతో ప్రతిష్టాత్మకంగా స్థానిక సం స్థలకు ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల కమి షన్ శ్రీకారం చుట్టగా ఆరంభం లోనే హైకోర్టు అడ్డుకట్ట వేయ డంతో ఒక్కసారిగా స్థానిక సంస్థలకు రంగంలో నిలవడానికి సంసి ద్ధమైన రాజకీయ పక్షాల శ్రేణుల ఆశలపై నీళ్ల జల్లినట్టైంది. మరోవైపు పంచాయతీలలో సమ స్యలను పట్టించుకునే నాథుడు లేని పరిస్థితుల్లో కొత్త ప్రజాప్రతినిధులు వస్తే తమ కష్టా లు ఈడేతరాయని భావించిన ప్రజలకూ వారి ఆశలు దూర మవుతున్నాయి.

రంగారెడ్డి జిల్లాలో స్థానిక గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీస ర్లుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక చర్యలు చేపట్టి నప్పటికి ఆశించినంత సత్ఫలి తాలు రావడం లేదనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఎమ్మార్వో, ఎండీవో, ఎంపీవో, ఎంఈవో వివిధ శాఖల అధికా రులను జిల్లాలోని మేజర్ గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీస ర్లుగా అదనపు బాధ్యతలు అప్ప గించారు. అయితే వారంతా ఆయా గ్రామాలను సంద ర్శించ కుండా కార్యాలయాలకే పరిమి తమవుతున్నారు. వారానికి ఒకసా రి కూడా క్షేత్రస్థాయిలో పర్యటిం చిన దాఖలాలు లేవు. ఇక గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల పరిస్థితి ఇష్టారాజ్యంగా ఉంది. మహేశ్వరం, కల్వకుర్తి, షాద్ నగర్ నియోజకవర్గంలో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్పెషల్ ఆఫీసర్లను జిల్లా పంచాయతీ అధికారి మోహన్ సస్పెండ్ చేశారు కూడా.

**జిల్లా స్థాయిలో పర్యవేక్షణ లేదు**

గ్రామాల్లో స్థానికంగా నెలకొన్న సమస్యలు, ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, వైద్యం, విద్య, రహదా రులు, డ్రైనేజీ పనులపై స్పెషల్ ఆఫీసర్లు ఏనాడు సమీక్షించకపో వడంతో గ్రామాల్లో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. వారి పనితీరును ఎప్పటికప్పుడు చక్కది ద్దాల్సిన జిల్లా స్థాయి అధికారులు కూడా వీరిపట్ల నిర్లక్ష్య దోరణి వ్యవహరించడంతో ఇష్టాను సారంగా విధులు నిర్వహి స్తున్నారు.

**పథకాల అమలులో కొరవడిన సమన్వయం**

రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామీణ అట్టడగు వర్గాల ప్రజలకు చేరవే యడానికి అనేక పథకాలను ప్రవేశ పెట్టినప్పటికి గ్రామాల్లో మారు మూల ప్రాంతాల

మిగతా 2లో

# గురుకులంలో కలకలం
## చదవడం ఇష్టంలేక టెన్త్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

- తల్లిదండ్రులకు చెప్పినా వినడం లేదని ఆవేదన
- ఫినాయిల్ తాగేయడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన సిబ్బంది
- విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉందన్న ప్రిన్సిపల్
- కేశంపేటలో ఆందోళన..



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో చంద్రశేఖర్

**షాద్‌నగర్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం జ్యోతిబాపూలే ప్రభుత్వ గురుకుల పాఠశాలలోని ఓ విద్యార్థి ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఉదంతం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే చిలకమర్రి గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు హర్షవర్ధన్ పదోతరగతి చదువుతున్నాడు. తనకు గురుకుల పాఠశాలలో చదువుకోవంటం ఇష్టం లేదని కొంతకాలంగా ఇంట్లో చెబుతున్నా తల్లిదండ్రులు పట్టించుకోవటం లేదని స్నేహితుల వద్ద ఆవేదన వ్యక్తంచేసేవాడని తాజాగా తమ దృష్టికి వచ్చిందని ప్రిన్సిపల్ ప్రీతి తెలిపారు. తనను కుటుంబ సభ్యులు బలవంతంగా ఇక్కడ చదివిస్తున్నారని అంటూ ఉండేవాడని, పాఠశాలలోనూ చదువు పట్ల అయిష్టతో ఉండేవాడని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దసరా సెలవులకు ఇంటికి వెళ్లి వచ్చిన హర్షవర్ధన్ గురువారం అల్పాహారం సమయంలో ఒక మూత ఫినాయిల్ సేవించినట్టు తమ దృష్టికి రావడంతో వెంటనే అప్రమత్తమై స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించినట్లు తెలిపారు. అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని చెప్పారు.

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరా**

ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం ఆరా తీశారు. ప్రభుత్వం, గురుకుల సిబ్బంది ఎంతో చిత్తశుద్ధితో విద్యార్థులకు చదువులు అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు సమస్యలు ఉంటే ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు.

**గతంలోనూ రెండుసార్లు పాఠశాల నుంచి పరారీ**

విద్యార్థి ఆత్మహత్యాయత్నం సంఘటనపై ఎంఈఓ చంద్రశేఖర్ హుటాహుటిన శుక్రవారం గురుకుల పాఠశాలను సందర్శించారు. అన్ని విభాగాలను తనిఖీ చేసి.. ఉపాధ్యాయులతోను.. విద్యార్థులతో ను విడి విడిగా సమావేశమయ్యారు. పాఠశాలలో పరిస్థితులు.. ఇతర సమస్యలపై ఆరా తీశారు. గురుకుల పాఠశాలలో చదువుకోవటం ఇష్టలేకనే పదోతరగతి హర్షవర్ధన్ ఫినాయిల్ సేవించాడని, సహచర విద్యార్థి వీరాంజనేయులు సహకారంతో ఫినాయిల్ బాటిల్‌ను తెప్పించుకున్నాడని ప్రిన్సిపల్ ప్రీతి ఎంఈవోకు వివరించారు. తనకు చదువుకోవడం ఇష్టం లేదంటూ గతంలో రెండుసార్లు పాఠశాల నుండి పారిపోయాడని వివరించారు. ఏదైనా సమస్య ఉంటే పాఠశాల సిబ్బంది, అధికారుల దృష్టికి తీసుకురావాలని.. ఇలా అఘాయత్యాలకు పాల్పడటం సరికాదని

మిగతా 3లో

## తల్లిదండ్రులకు దూరంగా ఉండలేక
### మంబాపూర్‌లో హాస్టల్ భవనంపై నుంచి దూకేసిన విద్యార్థి
### బాధితుడికి స్వల్పగాయాలు

**పెద్దేముల్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తల్లిదండ్రులకు దూరంగా చదువుకోవడం ఇష్టంలేని ఒక విద్యార్థి గురుకుల పాఠశాల భవనంపై నుంచి దూకగా అదృష్టవశాత్తు స్వల్పగాయాలతో బయటపడ్డారు. గాయపడిన విద్యార్థిని ఉపాధ్యాయులు వెంటనే ఆటోలో ఆసుపత్రికి తరలించారు. తాండూరు పట్టణం రాజీవ్ కాలనీ సమీపంలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు చేయించారు. వివరాల ప్రకారం..వికారాబాద్ జిల్లా ధారూర్ మండలానికి చెందిన ఓ విద్యార్థి పెద్దేముల్ మండలం మంబాపూర్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల దసరా పండుగకు వెళ్ళిన విద్యార్థి తనకు హాస్టల్లో ఉండి చదవడం ఇష్టంలేదని తల్లిదండ్రులకు చెప్పాడు. గత సంవత్సరం ఇదే పాఠశాలలో చదివిన నీవు ఇప్పుడెందుకు వద్దంటున్నావని అడిగారు. నీకు ఇష్టం లేకుంటే వచ్చే ఏడాది నుంచి ఎక్కడైన చదువుకుందువని నచ్చజెప్పి మంగళవారం పాఠశాలకు పంపించారు. మూడు రోజులు బాగానే ఉన్నా విద్యార్థి శుక్రవారం ఏమి ఆలోచించాడో ఏమో కాని పాఠశాల మొదటి అంతస్తుపై నుంచి దూకేశాడు. ఆందోళనకు గురైన పాఠశాల ఉపాధ్యాయులు వెంటనే ఆటోలో ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు వచ్చె వరకు ఆసుపత్రిలో ఉండి వైద్యం చేయించారు. ప్రస్తుతం విద్యార్థికి ఎలాంటి ప్రమాదంలేదని వైద్యులు సూచించినట్లు తల్లిదండ్రులు తెలిపారు.



తాండూరులో ధర్నా చేపడుతున్న బిసి సంఘాల ప్రతినిధులు

# ఇది అగ్రవర్ణాల కుట్ర

- మమ్మల్ని స్వార్థ రాజకీయాల కోసం వాడుకుంటున్నారు
- బిసిలకు పదవులు వస్తుండటం ఓర్వలేకే మోకాలడ్డు పెట్టారు
- రిజర్వేషన్ల స్టేపై బిసి సంఘాల నిరసనబాట

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 10, ప్రభాతవార్త :** బిసి రిజర్వేషన్‌పై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆవర్గాల నేతలు శుక్రవారం భగ్గుమన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవోను, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద బిసి సంఘాల ప్రతినిధులు ధర్నాకు దిగారు. బీసీ రిజర్వేషన్లపై ఇచ్చిన స్టేను జీర్ణించుకోలేక పోతున్నామని ఆందోళన వ్యక్తంచేశారు. రాజ్యాధికారం బీసీలకు దక్కకుండా అగ్రవర్ణాల కుట్ర పన్నాయని ఆరోపించారు. రాజ్యం అగ్రవ ర్ణాల చేతుల్లో ఉన్నంత కాలం బహుజనులు బానిసలుగా బతకాల్సిందేనా అంటూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు కందుకూరి రాజ్‌కుమార్ ముదిరాజ్ ప్రశ్నించారు. హైకోర్టు స్టే ఆర్డర్‌కు వ్యతిరేకంగా శుక్రవారం తాండూరులోని అంబేద్కర్ కూడలి వద్ద పెద్ద ఎత్తున బీసీ సంఘాల ప్రతినిధులు ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యే నుంచి సీఎం వరకు ఎక్కువ శాతం అగ్రకులాల వారే పదవులు అనుభవిస్తుంటే స్థానిక సంస్థలలోనైనా 42 శాతం బీసీలకు పదవులు వస్తాయని భావించామని

మిగతా 2లో

# శామీర్‌పేటలో ఇంటర్నేషనల్ రోయింగ్ ఛాంపియన్‌షిప్
## జలకళతో ఉన్న పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లు



**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), అక్టోబరు 10, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం, రోయింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు ఇంటర్నేషనల్ రోయింగ్ ఛాంపియన్‌షిప్-2026 జిల్లాలోని శామీర్‌పేట పెద్ద చెరువులో నిర్వాహణ కోసం రోయింగ్ ఫెడరేషన్ టెక్నికల్ టీమ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫీషియల్స్ వారు తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్‌చైర్మన్, అండ్ ఎండి, శామీర్‌పేట తహసీల్దార్, జిల్లా యువజన క్రీడల అధికారి, సిబ్బంది, జిల్లా ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు. పెద్ద చెరువు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నిండు కుండాల ఉండటంతో ఇక్కడ రోయింగ్ ఛాంపియన్‌షిప్‌కు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. ఆహ్లాదభరితంగా ఉన్న శామీర్‌పేట పెద్ద చెరువును పలువురు తిలకించటానికి వస్తున్నారు.



రోయింగ్ ఛాంపియన్‌షిప్ ఏర్పాట్లను తనిఖీ చేస్తున్న దృశ్యం

## ఈసారి కిక్కు తగ్గిందబ్బా!
- మద్యం టెండర్లుకు అనాసక్తి..
- ముందుకురాని వ్యాపారులు
- ఫీజు ధర రూ.3లక్షలు చేయడమే కారణం

**రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ప్రస్తుతం ఉన్న వైన్ షాపులకు నవంబర్ 30వ తేదీతో లైసెన్సు గడువు ముగుస్తోంది. దీంతో కొత్త టెండర్లకు ప్రభుత్వం చేస్తోంది. డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు రెండేళ్ల పాటు వైన్ షాపుల లైసెన్స కోసం దరఖాస్తులు ఆహ్వానించగా టెండర్ల ప్రక్రియ రంగారెడ్డి జిల్లాలో మందకొడిగా సాగుతోంది. సెప్టెంబర్ 26న ఈ ప్రక్రియ ప్రారంభం అవ్వగా.. ఈ నెల18తో ముగియనుంది. అయితే ఎక్సైజ్ శాఖ ఆశించిన స్థాయిలో దరఖాస్తులు దాఖలు కావడంలేదు. ఉమ్మడి రంగారెడ్డి డివిజన్ పరిధిలో మొత్తం 514 మద్యం షాపులకు ఉండగా అందులో 294 మద్యం షాపులకు ఒక్క దారఖాస్తు పడలేదు. 220 దుకాణాలకు ఇప్పటివరకు కేవలం 742 దరఖాస్తులు మాత్రమే దాఖలయ్యాయి. సరూర్‌నగర్ సర్కిల్లో 138 షాపులు ఉండగా 81 షాపులకు టెండర్ల్ పడలేదు. 57 వైన్స్‌లకు 128 టెండర్లు వచ్చాయి. మేడ్చల్ సర్కిల్లో 118 షాపులకుగాను 75వైన్స్‌లకు టెండర్ల్ పడలేదు. 43 షాపులకు 94 టెండర్లు

మిగతా 2లో

## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు



వడ్డేపల్లి రాజేశ్వరరావును సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

పవిత్రమైన దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా వెలుగొందుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. వెంకటేశ్వర నగర్‌లో గల శ్రీ అభయాంజనేయ స్వామి సమేత శ్రీ కోదండరామాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శుక్రవారం దేవాలయాన్ని దర్శించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణా లను చేపటడం బృహత్కర కార్యక్రమం అన్నారు. శ్రీ కోదండ రామ స్వామి ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె.పి.రాములు సాగర్, గౌరవాధ్యక్షులు వెంకట్ స్వామి సాగర్, అధ్యక్షుడు జె. సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి చింతకాయల హనుమంతరావు (అనిల్),కోశాధికారి, కె. లక్ష్మణ్, జి.సంజీవరెడ్డి, కె.పి.రామ్ సాగర్, వేముల ఆంజనేయులు జి.యన్. రెడ్డి, వై. హరినాథ్, ఆర్.కె. దయాసాగర్, ఎన్. గంగాధర్ సాగర్, చంద్రమోహన్ సాగర్, శివసాగర్, శ్రీనివాస్ సాగర్, కిషోర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్ శివాలయంలో దత్తాత్రేయ హోమం



హోమంలో పాల్గొన్న బండి రమేష్

**కూకట్‌పల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్ లోని శివాలయంలో శుక్రవారం దత్తాత్రేయ హోమం ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు నరసింహ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి హోమ క్రతువులో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మహాదేవుడు, దత్తాత్రేయ కృపతో ప్రజలందరూ బాగుండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య, వరహాల స్వామి, మధురి రామ్, అరుణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పికిల్‌బాల్ టోర్నమెంట్

**హైదరాబాద్, అక్టోబరు 10,ప్రభాతవార్త:** హైదరాబాద్ పికిల్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి నుంచి పికిల్ బాల్ ఓపెన్ టోర్నమెంట్ ఆరంభం కానుంది. హైదరాబాద్‌లోని ప్యాడిల్‌వేవ్ వేదికగా రెండు రోజుల పాటు రౌండ్ రాబిన్, నాకౌట్ ఫార్మాట్‌లో ఈ టోర్నమెంట్ జరుగుతుంది. ఓపెన్ విభాగంలో మహిళలు, పురుషుల సింగిల్స్, డబుల్స్‌తో పాటు మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో ప్యాడ్లర్లు పోటీపడనున్నారు. సుమారు 200 మంది క్రీడాకారులు పోటీపడుతున్న ఈ టోర్నమెంట్‌లో విజేతలకు రూ.1.5 లక్షలు నగదు బహుమతి అందిస్తున్నామని హైదరాబాద్ పికిల్‌బాల్ సంఘం అధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీనివాస్

## ఆర్టీసీ ఛార్జీలను పెంచడం సరికాదు : ఉమా మహేష్




ఆర్‌టిసి బస్సు చార్జీలు తగ్గించాలని నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

**జగద్గిరిగుట్ట, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**

ఆర్టీసీ ఛార్జిలను పెంచడం సరికాదని, పెంచిన ఆర్‌టిసి ఛార్జిలను తగ్గించాలని కోరుతూ శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొంతమంది పెట్టుబడిదారులకు కోట్లాది రూపాయలు ఇస్తూ, కోట్లాది మంది ప్రజలకు ఉపయోగపడే ఆర్‌టిసి ఛార్జిలను పెంచడం అంటే ప్రభుత్వాలు ఉన్నవాళ్లకు ప్రజల నుండి వసూలు చేసి పెట్టుబడిదారులకు పంచడానికే ఉన్నాయన్నారు. ఇది తెలుసుకోలేని ప్రజలు బూర్జవా పార్టీలకు ఓట్లు వెయ్యడం ద్వారా ఇలాంటి కష్టాలు వస్తాయని ప్రజలు వాటిని గ్రహించేంత వరకు కమ్యూనిస్టులుగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి పేద ప్రజలపై భారం పడకుండా నిర్ణయాలు తీసుకోవాలని, వెంటనే పెంచిన ఛార్జిలను తగ్గించి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, సిపిఐ నాయకులు నర్సింహ రెడ్డి, వెంకటేష్, ఇమామ్, చంద్రయ్య, శ్రీనివాస్ చారీ, రాజు, సామెల్, యాదగిరి, నర్సింహ, చంద్రకాంత్, గురప్ప, ఆశప్ప, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరం : పెద్దాల



విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న తెలంగాణ ఉద్యమ నేత పెద్దాల నర్సింహ్మ

**కంటోన్మెంట్,అక్టోబర్ 10 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు స్వచ్ఛంద సంస్థలు తగిన ప్రోత్సాహాన్ని అందించాలని తెలంగాణ ఉద్యమ నేత, 5వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నేత పెద్దాల నర్సింహ్మ తెలిపారు. వరల్డ్‌న విజన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో కంటోన్మెంట్‌లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వంద మంది విద్యార్థులకు పెద్దాల నర్సింహ్మ చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ ప్రతినిధులు అరుణ్ జ్యోతి, క్రిష్ణ, సునీత, యాదగిరి, గురునాథ్, నరేశ్,బాబురావ్ తదితరులు పాల్గొన్నారు.

### బిసి రిజర్వేషన్లు అమలు చేయడంలో బిజెపి ద్రోహం : సిపిఐ




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నేతలు కాంపల్లి శ్రీనివాస్ తదితరులు

**అడ్డగుట్ట, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అడ్డుకొని బిసిలకు ద్రోహం చేస్తుందని సికింద్రాబాద్ సిపిఐ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు బిజెపి కాలయాపన చేస్తుందన్నారు. కోర్టులో కేసులు వేస్తూ బిజెపి బీసీలకు అండగా ఉంటామని మాయమాటలు చెబుతూ డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొమురవెల్లి బాబు, గౌరి నాగరాజు, పాకాల యాదగిరి, సత్యనారాయణ, కొండల్, శ్రీనివాస్, సుదర్శన్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్



కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## పుత్లీబౌలి కాంప్లెక్స్‌లో అభివృద్ధి పనులు చేయిస్తా : కార్పొరేటర్

**గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 10ప్రభాతవార్త:** పుత్లీబౌలి మున్సిపల్ కాంప్లెక్స్ పరిసరాలు పూర్తిగా అపరి శుభ్రతగా మారిందని పుత్లీబౌలి కాంప్లెక్స్ వ్యాపారులు స్థానిక కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ విన్నవించారు. కాంప్లెక్స్ పరిసరా ప్రాంతాలల్లో వ్యాపారులతో కలిసి పాదయాత్రలో ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారంతోపాటు ప్రమాదస్థితిలో ఉన్న కాంప్లెక్స్‌ను చూసి ఆశ్చర్యపోయారు. అనతరం ఏర్పాటుచేసిన సమావే శంలో కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ మాట్లాడూతూ వీలైనంత తొందరంగా కాంప్లెక్స్ ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచె దారాన్ని తొలగించడంతో పాటు పరిశుభ్రంగా ఉండే విధం గా సంబంధిత జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తాననివ్యాపారులకు హామి ఇచ్చారు. పన్నులు, అద్దెలు చెల్లిస్తున్నప్పటికి కాంప్లెక్స్ లో అభివృద్ధి పనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు అరికట్టేందుకే డ్రంకెన్ డ్రైవ్

### గాంధీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి



డ్రంకెన్ డ్రైవ్‌లో పరీక్షలు చేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది

**ముషీరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకే డ్రంకెన్ డ్రైవ్‌ను నిర్వహి స్తున్నట్లు గాంధీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి.వెంకటలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ ని త్యం జరగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం మ ద్యం సేవించి, వాహనాలు నడపటం వల్లనే జరుగుతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితులలో వాహనాలు నడపకూడదని, దీనిపై వాహన దారులకు అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు కూడా చేపట్టామని గుర్తు చేశారు. వాహనదారులు నిర్లక్ష్యం వహించకుండా, వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగస్వాము లు కావాలని సూచించారు.



ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు అభినందనలు తెలుపుతున్న ఎన్.ఎఫ్.సి.వర్కర్స్‌యూనియన్ నూతన కార్యవర్గం

## కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,అక్టోబర్ 10 ప్రభాతవార్త:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి, వారి హక్కుల సాధన కోసం ఛాయశక్తుల కృషి చేస్తానని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మౌలాలిలోని ఎన్.ఎఫ్.సి.అను ఇంధన సంస్థ ఇండస్ట్రీయల్ వర్కర్స్‌యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎంపికైన నూతన కార్యవర్గం ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు, సంస్థల యాజమాన్యాలకు వారధిగా యూనియన్లు పనిచేయాని సూచించారు. సంస్థల అభివృద్ధికి కూడా యూనియన్‌లు తోడ్పాటును అందించాలన్నారు.

## కమనీయం నృత్యదీక్షాలయ కళా ఉపాసన కూచిపూడి నృత్యహేల

**రవీంద్రభారతి, అక్టోబరు 10 ప్రభాతవార్త :**



జ్యోతిప్రకాసనం చేసి కళా ఉపాసనను ప్రారంభిస్తున్న అరుణబిక్షు, సంధ్యారాజు, లక్ష్మీశంకర్ తదితరులు

జాతీయస్థాయిలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన అద్వితీయ కళాకారులచే రెండురోజులపాటు కళా ఉపాసన పేరిట నిర్వహించబడిన కూచిపూడి నృత్యహేళ కమనీయం నవరసభరితంగా సాగాయి. ప్రముఖ కూచిపూడి నాట్య శిక్షణా సంస్థ నృత్యదీక్షాలయ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో తొలిరోజు కళా ఉపాసన గణపతిని స్తుతిస్తూ ప్రారంభమై నాట్యగురు కల్పన శ్రీనివాస్ శిష్యురాలు నిత్యధవళ సౌర్యం అంశంగా సూర్యుదేవుడ్ని; లక్ష్మీశంకర్ శిష్యురాలు జి.వేద కుమారస్వామిని స్మరిస్తూ కౌమారం; బాలకృష్ణన్ శిష్యురాలు విష్ణువును స్తుతిస్తూ వైష్ణవి; పద్మా జైకిషోర్ శిష్యురాలు సాత్విక్‌రెడ్డి శక్తిని స్తుతిస్తూ శాక్తం; చావలి బాలాత్రిపుర సుందరి శిష్యురాలు సౌమ్య శివుని స్తుతిస్తూ శైవం అంశాలతో; సీతామహాలక్ష్మి శిష్యురాలు మనీషలు నృత్యవైభవాన్ని ప్రదర్శించి వీక్షకుల్లో భక్తితత్వాన్ని ద్విగుణీకృతం చేసి ఆధ్యాత్మికలోకంలో విహరింపజేశాయి. మరునాడు దీక్షితులు, అమృతా, లాహిరి, లాస్యకల్ప, షర్మిలా విశ్వాస్ తదితరులు అద్భుత నాట్యవిన్యాసాలతో తాత్వికభావన రేకెత్తించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుప్రసిద్ధ నాట్యగురువు అరుణబిక్షూ, సంధ్యారాజు కళాకారులను అభినందించి శుభాశీస్సులందజేశారు. సంస్థ నిర్వాహకురాలు లక్ష్మీశంకర్ రెండురోజులపాటు వివిధ కూచిపూడి నృత్యాంశాలతో ప్రదర్శనల ఏర్పాటుతో చేస్తున్న కళాసేవ, ప్రోత్సాహాన్ని శ్లాఘిస్తూ ఎంతగానో అభినందించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి విజయం తథ్యం

### -మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న రఘునందన్‌రావు

నవంబర్ 11న జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించటం తథ్యమని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు స్పష్టం చేశారు. శుక్రవారం బీజేపీ అంబర్‌పేట్ అసెంబ్లీ నియోజకవర్గం కోర్ కమిటీ సమావేశం నగర కార్యాలయంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై రఘునందన్‌రావు మాట్లాడుతూ 2019లో ఎంఐఎం నుండి పోటీ చేసిన అభ్యర్థే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయటం అంటే కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కైనట్లేనని, ప్రజలందరూ ఈ విషయం ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. 11 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, ఇంకా బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ఆ ఓటు మూసీ నదిలో వేసినట్లేనని అన్నారు. రాబోయే నెల రోజులు అందరం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకై పనిచేసి, విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతంరావు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు జి.ఆనంద్‌గౌడ్, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్‌రెడ్డి, కన్నె రమేష్‌యాదవ్, శ్యాంరాజ్, నందకిషోర్ యాదవ్, కార్పొరేటర్ అమృత, మూల రవీందర్‌గౌడ్, సూర్య ప్రకాష్‌సింగ్, డివిజన్ అధ్యక్షులు బల్వీర్,ప్రశాంత్ జోషి, నాగరాజుచారి, నరేష్‌గౌడ్,శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

## శివాలయం పరిసర ప్రాంతాలను పరిశీలించిన కార్పొరేటర్

**పురానాపూల్,అక్టోబర్ 10ప్రభాతవార్త:** పురానాపూల్ వంతెన కింద ఉన్న చారిత్రాత్మకమైన శివాలయంలో వరద తాకిడికి ఆవరణలో ఉన్న ఫ్లోరింగ్ పూర్తిగా కొట్టుక పొయిన విషయం తెలిసిందే. శుక్రవారం పురానాపూల్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ జిహెచ్ఎంసి ఇంజనీర్ గంగాప్రసాద్‌తో కలిసి ఆలయ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించా రు. ఈసందర్భంగా ఆయన మాట్లా డూతూ హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లు ఎత్తి వేయడం మూలం గా భారీ వరద రావడంతో ఆలయం ఆవరణలోని పోర్లింగ్ కొట్టుకుపో యిందన్నారు. అభివృద్ధి పనుల కోసం అంచనాలు తయారు చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. వీలైనంత తొందరంగా ఆలయం పరిసర ప్రాంతంలో ఫ్లోరింగ్ పనులతోపాటు



వరద తాకిడి అస్తవ్యస్తంగా మారిన ఫ్లోరింగ్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సున్నం

## ఎక్కడి సమస్యలు అక్కడే

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు చేరవేయడానికి స్పెషల్ ఆఫీసర్లు, స్థానికంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవోలు ఆయా శాఖల అధికారుల సమన్వయం లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అనుకున్న స్థాయిలో సత్ఫలితాలు రావడం లేదని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంబంధిత పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రితో పాటు పలువురు అసంతృప్తిని వ్యక్తం చేశారు.

**శాఖలవారీ సమీక్షలేవి?**

ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి సమీక్షలు, సమావేశాలు నిర్వహించి విధుల పట్ల నిరక్ష ్యం వహించే అధికారులపై కొరడా ఝుళిపించాలని ఆదేశించినప్పటికి రంగారెడ్డి జిల్లాలో మాత్రం క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తహసీల్దార్లు, ఆయా శాఖల వారీగా సమీక్షలు నిర్వహించుకోకపోవడం పట్ల ప్రభుత్వ పథకాల్లో ఆశించిన సత్ఫలితాలు రాకుండా అర్థాంతరంగా ఆగిపోతున్నాయని అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ అఖిలపక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా స్థానిక సంస్థల ఎన్నికలు ఆగిపోవడంతో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు గ్రామాల పనితీరుపై దృష్టిసారించాలని లేకపోత మరిన్ని విమర్శలు వచ్చే అవకాశముంది.

**మహేశ్వరంలో పేరుకుపోయిన చెత్త కుప్పలు**

మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు, అమీర్ పేట, నాగారంతో పాటు వివిద గ్రామాలను ఒక ప్రత్యేక అధికారితో ఆయా గ్రామాలను సందర్శించి స్థానిక సమస్యలను తెలుసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మహేశ్వరంలోని ప్రధాన రహదారులన్నీ చెత్తచెదారంతో దర్శనమిస్తున్నాయి. మహేశ్వరంకు ఆనుకుని ఉన్న ఊర చెరువు పూర్తిగా చెత్తచెదారంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో అక్కడి బస్తీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ స్పెషల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎంపీడీవో ఏనాడు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించడంలేదనే విమర్శలు ఉన్నాయి. అమీర్ పేట గ్రామానికి ఇంచార్జ్‌గా ఉన్న ఎంఆర్వో గతంలో సైదులు కూడా సందర్శించిన పాపానపోలేదు. ఇప్పుడు కొత్తగా వచ్చిన ఎమ్మార్వో కూడా అమీర్ పేటలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తే పరిస్థితులు మెరుగుపడుతాయనే అభిప్రాయాన్ని గ్రామస్తులు వ్యక్తపరుస్తున్నారు. ఇలా ఏ గ్రామాన్ని సందర్శించిన తాగునీరుతో పాటు అనేక సమస్యలు వెలువెత్తుతున్నాయని స్థానిక బస్తీ వాసులు ఆరోపిస్తున్నారు.

# ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాలి

..ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
..తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ సిఐ గురువయ్య
..హెల్మెట్స్‌ను అందజేసిన దాత రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన
..రోడ్డు ప్రమాదాలపై మరింత అవగాహన కల్పించాలి




శామీర్‌పేట ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ సిఐ గురువయ్య,పాల్గొన్న దాత రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, శామీర్‌పేట డిఐ రాజు, స్థానిక ఎస్ఐ,ట్రాఫిక్ ఎస్ఐల దృశ్యం



ప్రెస్‌క్లబ్ సభ్యులకు హెల్మెట్స్‌లను పంపిణీ చేసిన సిఐ గురువయ్య, దాత రాష్ట్ర హాజ్‌కమిటీమెంబర్ ఎండి ముజీబుద్దీన్,పాల్గొన్న డిఐ రాజు, ఎస్ఐలు నవీన్‌రెడ్డి,శశిధర్‌రెడ్డి

**త శామీర్‌పేట, అక్టోబరు 10, ప్రభాతవార్త :** ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్స్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ సిఐ గురువయ్య సూచించారు. శుక్రవారం శామీర్‌పేట ఉమ్మడి మండల ప్రెస్‌క్లబ్‌లో దాత, రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్ సభ్యులకు హెల్మెట్స్ అందించటంతో సిఐ గురువయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి సభ్యులకు (పాత్రికేయులకు) హెల్మెట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఐ గురువయ్య మాట్లాడుతూ 85శాతం ద్విచక్రవాహనదారులు హెల్మెట్స్ ధరించకనే రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందుతున్నారని, ప్రాణాలు పోతే తిరిగా రావని ద్విచక్రవాహనాలు నడిపే వారు ఖచ్చితంగ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్స్ ధరించాలని స్పష్టం చేశారు. హెల్మెట్ పెట్టుకున్నాక కూడ బెల్టు క్లిప్ కూడ పెట్టుకోవాలన్నారు. హెల్మెట్స్ ధరించాలని ప్రాణాలు కాపాడుకోవాలని అన్నారు. దాత రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్ సమాజ సేవలో భాగంగా పాత్రికేయులకు ఉచితంగ హెల్మెట్స్‌ను పంపిణీ చేసినందుకు సిఐ గురువయ్య అభినందించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ కూడ బైక్ వాహనం నడపరాదని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనంపై దూరం వెళ్లినా, దగ్గరలో వెళ్లిన ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. రాంగ్ రూట్‌లో వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని అన్నారు. ట్రాఫిక్ రూల్స్‌పై, సైబర్ క్రైమ్‌పై కూడ ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కల్గి ఉండాలని, ప్రజల్లోను చైతన్యం తీసుకరావాలని ఆయన సూచించారు. అదే విధంగా సైబర్ క్రైమ్ మీద కూడ ప్రతి ఒక్కరు అవగాహన పొంది ఉండాలన్నారు. శామీర్‌పేట డిఐ రాజు మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు హెల్మెట్స్ ధరించకనే రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందటం జరుగుతుందని, వీరిలో 14ఏళ్ల నుంచి 30సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారే ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. సైబర్ క్రైమ్ మీద కూడ అందరు అవగాహన కల్గి ఉండాలన్నారు. అదే విధంగా ట్రాఫిక్ ఎస్ఐ నవీన్‌రెడ్డి, శామీర్‌పేట ఎస్ఐ శశిధర్‌రెడ్డిలు రోడ్డు ప్రమాదాల విషయంపై ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్స్ ప్రాధాన్యత పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. రోడ్డు ట్రాఫిక్ నిబంధనల విషయంపై ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలని వారు సూచించారు. పోలీస్ దయల్ 100నెంబర్ మాదిరగా, సైబర్ క్రైమ్‌కు సంబంధించి 1930, 1945నెంబర్లను సంప్రదించాలని వారు సూచించారు. దాత రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్ మాట్లాడుతూ హెల్మెట్స్ పంపిణీ చేసే అవకాశం కల్పించినందుకు అవకాశం దక్కిందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. రాజీవ్‌రహదారిన ప్రధాన చౌరస్తాల వద్ద సిగ్నల్స్ ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీ తరపున నివేధికలు గతంలో ప్రభుత్వానికి పంపటం జరిగిందని, సమాజ శ్రేయస్సు కోసం తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. అదే విధంగ పాత్రికేయులకు గ్రూపు ఇన్సురెన్స్ కూడ చేయటం జరుగుతుందని ఎండి ముజీబుద్దీన్ వివరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు క్యాతం రవి, ప్రధాన కార్యదర్శి బి.ప్రభాకర్‌యాదవ్, కమిటీ కార్యవర్గం, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## ఇది అగ్రవర్ణాల కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

రాజ్‌కుమార్ అన్నారు. ఇది కూడా ఓర్వలేక కోర్టులను ఆశ్రయించడం అప్రజాస్వామికమని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు కేవలం స్వార్థ రాజకీయాల కోసం వాడుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలపై నిబద్ధత ఉంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలో కోర్టులో ఇంప్లేడ్ పిటీషన్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలైతే ముస్లీములు లబ్ది పొందుతారన్న సాకుతో బీజేపీ కూడా అడ్డుపడుతోందని ఆరోపించారు. గతంలో 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గడానికి బీఆర్ఎస్ కారణమని మండిపడ్డారు. కోర్టులో పిటీషన్ వేసిన మాధవరెడ్డిని అడ్డుకునే శక్తి సీఎం రేవంత్‌కు ఉన్నా మౌనం వహించడం వెనక కారణమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ నేతలు సయ్యద్ షుకూర్, గడ్డం వెంకటేష్, అనిత, మంజుల, విజయలక్ష్మి, జగదీశ్వరి, శివలీల, బస్వరాజ్, నరేందర్, కృష్ణ, పరమేష్, రాము, పరమేష్, మంతటి రాజు, బాబు, యాసర్, టైలర్ రమేష్, జుంటుపల్లి వెంకట్, జావీద్, అరుణ్‌రాజ్, సురేష్, అంజాద్‌ఆలీ, బాష, వినోద్, నందు, పాండు తదితరులు పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## ఈసారి కిక్కు తగ్గిందబ్బా

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే దాఖలయ్యాయి. ఇక మల్కాజిగిరి సర్కిల్లో 88 షాపులు ఉండగా 38 వైన్స్‌లకు దరఖాస్తులు రాలేదు. 50 వైన్స్‌లకు 220 టెండర్లు నమోదుఅయ్యాయి. ప్రస్తుతం కొనసాగుతున్న 495 షాపులతో పోలిస్తే, 2025-27 సంవత్సరాల కాలానికి ప్రభుత్వం రంగారెడ్డి డివిజన్‌లో కొత్తగా 19 వైన్స్‌షాపులను ఎక్సైజ్ శాఖ పెంచింది. ముఖ్యంగా శంషాబాద్, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ వంటి ప్రాంతాల్లో షాపుల సంఖ్య పెరిగింది. అత్యధికంగా శంషాబాద్ సర్కిల్లోనే ఏకంగా 11 కొత్త షాపులను పెంచి టెండర్లను ఆహ్వానించారు. మేడ్చల్ సర్కిల్లో లోని ఒక స్టేషన్లో మాత్రం షాపులను తగ్గించారు. టెండర్ల దాఖలుకు ఈ నెల 18వ తేదీ చివరి రోజు కావడం, ప్రస్తుతం దరఖాస్తులు మందకొడిగా ఉండటంతో అధికారులు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. అయితే చివరి వారం రోజుల్లో దరఖాస్తుల సంఖ్య పెరుగుతుందని ఎక్సైజ్ శాఖ అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాపులకు దాఖలైన టెండర్లను ఈనెల 23న లక్కీ డ్రా ద్వారా అధికారులు ఎంపిక చేయనున్నారు.

### మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచటమే ప్రధాన లక్ష్యం

**ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి**

**ముషీరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** మానసిక ఆరోగ్య సమస్య లు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ప్రపంచ ఆరోగ్యం సంస్థ అక్టోబర్ 10 ప్రపంచ ఆరోగ్య మానసిక దినోత్సవంగా ఏర్పాటుచేసిం దని ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కే.మనోజ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఆరోగ్య మానసికి దినోత్సవం సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మన దేశంలో మానసిక వ్యాధుల పట్ల సరైన అవగాహన లేకపోవటం వల్ల అనేక మంది జీవి తాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి మనిషి మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవం తుడు అవుతాడని, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ఒత్తిడి, ఆందోళన లేకుండా చూసుకోవాలని సూచించారు.

## విద్యార్థుల్లో సాంకేతికత పట్ల ఆసక్తి పెరిగింది

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా విద్యార్థుల్లో సాంకేతిక స్ఫూర్తి రోబోటిక్స్ శిక్షణ బీజం వేసిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాల ను అందించేందుకు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ కార్యక్రమం వికారాబాద్ జిల్లాలో విజయవంతంగా అమలైందని అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సంగం లక్ష్మి బాయి ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి ప్రదర్శనల ను వీక్షించారు. విద్యార్థుల ను ప్రశ్నలు అడిగి వారిలో సాంకేతిక పట్ల ఆసక్తిని పెంపొందించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని చూసి కలెక్టర్ విద్యార్థుల ను ప్రశంసించారు. శిక్షణ ప్రగతిని సమీక్షించి వారిని మరిన్ని ఆవిష్కరణల దిశగా ముందుకు సాగమని ప్రోత్సహించారు. జిల్లాలో 5 పాఠశాలల్లో రోబోటిక్స్ వర్క్‌షాప్‌లు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మొత్తం 568 మంది విద్యార్థులు (వీరిలో 453 మంది బాలికలు, 115 మంది బాలురు) ఉత్సాహంగా పాల్గొన్నారు.



సంగం లక్ష్మీబాయి గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**లాల్‌గడిమలక్‌పేటలో పర్యటించిన మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్**

**శామీర్‌పేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ పర్యటించారు. ఎస్సీ కాలనీలో మురికినీటి కాలువ సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మురికి కాలువ నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఆ కాలనీలో ఉన్న మురికి నీటి నిల్వ సమస్య గురించి స్థానికులను అడిగి ఆయన తెలుసుకున్నారు. శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్‌లో ఎంపి ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువార్డులు, పలు కాలనీలను ఆయన పర్యటించి స్థానికుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనీ నుంచి పొలాలకు వెళ్లే దారిలో మురికి నీటి నిల్వ ఉండి సమస్య ఉందని, ప్రజలు ఇబ్బందులు పడటాన్ని గుర్తించారు. మురికి నీటి కాలువ సమస్యను పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక నాయకులు ఎంపి ఈటలకు వివరించారు. గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు



ఎంపి ఈటల రాజేందర్

తెలుసుకుని ఎంపి ఈటల రాజేందర్‌కు మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణ దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణ, మాజీ అధ్యక్షులు కైర యాదగిరి, లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ మాజీ సర్పంచులు మామిండ్ల రోజారాణిఅశోక్, బీర్కూరి వెంకటేశ, కైర రమేశ్, గ్రామ బిజెపి నాయకులు ఆల రాజిరెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, పలువురు మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



రంగాపూర్ లో డంపింగ్ యార్డ్ పరిశీలించిన డిపిఓ

## వారంలో అన్నీ సెట్ రైట్ కావాలి

**డంపింగ్ యార్డ్ ఆకస్మిక తనిఖీలో డిపిఓ**

**నందిగామ ,అక్టోబర 10 ప్రభాతవార్తః** నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను శుక్రవారం డిపిఓ వి సురేష్ మోహన్ ఆకస్మికంగా పరిశీలన చేశారు. తడి పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియలో భాగంగా నిర్మించిన షెడ్ల దుస్థితిపై ఆయన అక్కడి సిబ్బందిని ఆరా తీశారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, వారం రోజుల లోపల అన్ని గ్రామాల్లో ఉన్న షెడ్లను ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వెంట ఎంపీఓ తేజసింగ్ ,రంగాపూర్ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కారోబార్ సురేష్ తదితరులున్నారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం

**...భూములు కోల్పోయిన రైతులకు త్వరలో నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తాం**

**..తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**

**పెద్దేముల్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తాండూరు పట్టణ శివారులోని బైపాస్ రొడ్డు నిర్మాణంలో భూమి కొల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందజేసేందుకు కృషిచేస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనో హర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి వికాస్ రాజ్(ఐఏఎస్)నుకలిసి రైతులకు నష్టపరిహారం అందించేందుకు రూ. 25 కోట్లు జీఓ మంజూరు చేయాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యేతెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్‌పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకుత్వరలో నష్టపరిహారం అందే విధంగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసిసి ప్రధానకార్యదర్శి ధారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ పనులతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడండి

**మేడ్చల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**మేడ్చల్‌లో జరుగుతున్న ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణంలో జరుగుతున్న ఇబ్బందులతో ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులకు సీపీఎం నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం సీపీఎం పార్టీ మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ మేడ్చల్‌లోని జాతీయ రహదారిలో ఫ్లైఓవర్ పనులు జరుగుతుండటం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని ఆరోపించాడు. ఈ ఫ్లైఓవర్ పనులు జరుగుతున్న మేడ్చల్ చెక్‌పోస్టు నుండి అత్వెల్లి వరకు రోడ్డు గుంతల మయంగా మారి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఈ గుంతలను పూడ్చకుండా కాంట్రాక్టర్ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించాడు. మేడ్చల్‌లో ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉందని, సమయంతో సంబంధం లేకుండా ట్రాఫిక్ జాం ఏర్పడుతున్నదని తెలిపారు. ఈ ఫ్లై ఓవర్ పనులు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు



ట్రాఫిక్ పోలీసులకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

దాదాపు 20 మంది వరకు ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించాడు. వెంటనే ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా గుంతలను పూడ్చాలని ఫ్లైఓవర్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు నర్సింగ్ రావ్, కొమురయ్య, వెంకటేష్, పూర్ణ చంద్, ప్రశాంత్, నర్సింగ్ రావ్, పూజ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవి, ఎయిడ్స్‌లపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**- కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రాధిక**

**ఇబ్రహీంపట్నం, అక్టోబరు 10, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు హెచ్‌ఐవి, ఎయిడ్స్ లపై అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ రాధిక తెలిపారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సు ను తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ దిశ, జాతీయ సేవా పథకం ఆదేశాల మేరకు విఎస్ఎస్ఏ ఎన్‌జిఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు..ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది? ఎలా వ్యాపించదు? హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు , చికిత్స



విద్యార్థులకు హెచ్‌ఐవి, ఎయిడ్స్‌లపై అవగాహన కల్పిస్తున్న జాతీయ సేవా విభాగం అధికారులు, కళాశాల అధ్యాపకులు

గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏ ఆర్ టి మందులు, ఏపీ ఎస్ ఏ సి ఎస్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలిపారు. అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ పూర్తి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా విభాగం అధికారులు డాక్టర్ రమేష్ డాక్టర్ రాకేష్ భవాని డాక్టర్ రచన, ప్రాజెక్ట్ మేనేజర్ రాఘవ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వయసులో చిన్న.. సేవలో మిన్న

**రాష్ట్రంలో మెరిసిన నందిగామ హోంగార్డ్**

**డిజిపి చేతుల మీదుగా అందుకున్న పురస్కారం**

**నందిగామ, అక్టోబరు 10 ప్రభాతవార్త :** సత్యం, న్యాయం, ధర్మం కనిపించే ఈ మూడు సింహాలు చట్టానికి ప్రతీకలైతే కనిపించని ఆ నాలుగో సింహమేరా పోలీస్ అనే సినీ డైలాగ్ ఉంది. అచ్చం అలాగే పువ్వు పుట్టగానే పరిమళించిందన్న చందంగా అతి సామాన్య కుటుంబంలో పుట్టిన నందిగామ గ్రామానికి చెందిన బోర్ర ఆంజనేయులు (బంటు) చిన్న వయసులోనే పోలీస్ హోంగార్డ్ వృత్తిలో చేరి శాంతి భద్రతల పర్యవేక్షణలో పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు సేవలు అందించారు. వృత్తిని ఆరాధ్య దైవంగా భావించిన ఆంజనేయులు సేవలను గుర్తించిన తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం పొందడం గర్వకారణం. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. చలికి వణుకుతూ.. రాత్రి పగళ్ళు కుటుంబాన్ని వదిలి ప్రజలకు సేవలందిస్తున్న యావత్ పోలీసు లోకానికి హోంగార్డ్



ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న హోంగార్డు ఆంజనేయులు.

ఆంజనేయులు స్వీకరించిన అవార్డు ఆదర్శం కాగలదని హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షి స్తూ హోంగార్డ్ ఆంజనేయులకు గ్రామస్తులు అభినందనలు తెలియ చేశారు.

## గివేం ఎలక్షన్లురా బాబు..! కప్పమంటారు.. విప్పమంటారు

**-కోడ్ ఎత్తివేతతో ముసుగులు తొలిగింపు**

**-ఆశావాహుల ఆశలు ఆవిరి**

**నందిగామ, అక్టోబరు 10 ప్రభాతవార్త :**స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలక్షన్ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పంచాయతీ కార్యదర్శులకు ప్రాణం వచ్చినట్లు అయింది .గ్రామస్థాయిలో మౌలిక వసతుల కోసం తమ జీతం డబ్బులు ఖర్చు చేశారు. కొందరైతే అప్పులు చేసి పనులు చేయించి ప్రజలకు ఏ సమస్య రాకుండా చూసుకున్నారు. ఎలక్షన్ షెడ్యూల్ రాకతో ఇక మాకు కష్టాలు రావని అనుకున్నారు. ఎలక్షన్ల సందడి మొదలై నోటి కాడికోచ్చిన ముద్ద జారి పడినట్లు ఎన్నికల నోటిఫికేషన్ పై హైకోర్టు స్టే ఇవ్వడంతో ఎన్నికల కోడ్ నిలిపివేశారు. గత నెల రోజులుగా గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది రాత్రి పగలు కష్టపడి ఎన్నికల కోడ్



సిడి తండాలో ఫ్లెక్సీ లకు వేసిన ముసుగులు తొలగించిన దృశ్యం

పకడ్బందీగా అమలు చేశారు. ఉన్నట్టుండి కోడ్ ఎత్తివేయడంతో గివేం ఎలక్షన్లురా బాబు.. కప్పమంటరు విప్పమంటారు ప్రజాధనం వృధా అంటూ.. నసుక్కుంటూ మహనీయుల విగ్రహాలకు, శిలాఫలకాలకు, ఫ్లెక్సీలకు వేసిన ముసుగులు తొలగించారు.

## రిజర్వేషన్ల పెంపు విషయంలో తగ్గే ప్రసక్తిలేదు

**42 శాతం రాకుండా చేసింది బిజేపి, బిఆర్ఎస్‌లే**

**- ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు**

**పెద్దేముల్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** బిసిలకు 42 శాతము రిజర్వేషన్ రాకుండా చేసింది బిజెపి, బిఆర్ఎస్ పార్టీలేనని కాంగ్రెస్‌పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు ఆరోపించారు. ఈ సందర్భంగా లొంక నర్సిములు మాట్లాడుతూ బిసిలకు రాజ్యాదికారం కోసం కాంగ్రెస్ ఎంతో కృషిచేసిందని అన్నారు. ముఖ్యంగాకులగణన చేసి బిసిలకు వాటా శాతం తెల్చేసి బిసిలకు రాజ్యాధికారం కట్టబెట్టెందుకు కాంగ్రెస్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. బిజేపి, బిఆర్ఎస్ పార్టీలుకేసులో అనుకూలంగా స్పందించాలని, లేనిచో ఆ రెండు పార్టీలు చరిత్రలో బిసి ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు.

## రిజర్వేషన్‌లను అడ్డుకోవడం అగ్రవర్ణాల కుట్ర

**కోర్టు స్టేకు వ్యతిరేకంగా పలుచోట్ల నిరసనలు**



### హైకోర్టు స్టేను వ్యతిరేకిస్తూ నిరసనలు

**కడ్తాల్, అక్టోబర్ 10, ప్రభాత వార్త :** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై హైకోర్టు జారీ చేసిన స్టే ఆదేశాలను తీవ్రంగా ఖండిస్తూ కడ్తాల్ మండల కేంద్రంలో మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిప్పళ్ల వెంకటేష్, మాజీ జడ్పీటిసి దశరథ్ నాయక్, ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా ఫూలే గారికి పుష్పాంజలి ఘటించి, ఆయన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మరియు పేదల హక్కుల కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫూలే గారి స్ఫూర్తితో బీసీ సమాజం ఐక్యంగా నిలబడి తమ హక్కుల కోసం పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని నేతలు పిలుపునిచ్చారు. బీసీలు దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి వెన్నెముకలుగా ఉన్నారని, స్థానిక సంస్థలలో బీసీల ప్రాతినిధ్యం తగ్గించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. హైకోర్టు స్టే ఆదేశం బీసీల రాజకీయ హక్కులను అణగదొక్కే చర్యగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సుప్రీంకోర్టులో అపీల్ చేసి, బీసీ రిజర్వేషన్లు కొనసాగించేలా తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీసీ సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా నినాదాలు చేశారు.

### ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానందరెడ్డి**

**వికారాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** త్వరలో జరుగబోయే స్థానిక



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానందరెడ్డి

సంస్థల ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.సదానంద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బిజెపి వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు శివరాజ్ గౌడ్ అధ్యక్షతన మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథి గా హాజరై ఆయన మాట్లాడుతూ, బిజెపి పార్టీ గతంలో కంటే ఇప్పుడు చాలా బలపడిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ స్థానం గెలిచినట్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఫలాలు సామా న్యులకు అందుతున్నాయని పేర్కొన్నారు. హై కోర్టు స్టే ముగిసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రజా ప్రతినిధులు లేక అభివృద్ధి కుంటుపడుతుందని, గ్రామీణ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని చెప్పారు. బిసిల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కో కన్వీనర్ అమరేందర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షులు సురేందర్, నాయకులు సూర్యప్రకాష్ ప్రశాంత్, రఘు, మోహన్ రెడ్డి, గొడుగు సుధాకర్, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్

### కాంగ్రెస్ అంటేనే బిసిలను మోసం చేసే పార్టీ

**-బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కె.గోపాల్ ముదిరాజ్**

**వికారాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అంటేనే బిసిల ను నమ్మించి గొంతుకోసే పార్టీ అని బీసీలకు అర్థం అయ్యేలా బిసి రిజర్వేష న్లు ఇచ్చినట్లు ఇచ్చి కోర్ట్ స్టే తో బీసీల ను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కె.గోపాల్ ముదిరాజ్ అన్నారు.శుక్రవారం వికారాబాద్ లోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో బీసీ రిజర్వేషన్ అంశం, స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే నేపథ్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అబద్ధాలు చెప్పి,అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అంటూ,బీసీ లకు42 శాతం రిజర్వేష న్లు కల్పిస్తామని చెప్పారు.కానీ 50 శాతం రిజర్వేష న్లు మించవద్దని అందరికి తెలిసిన సత్యం దానిని పట్టించుకోకుండా కాంగ్రెస్ ఇష్టారాజ్యంగా వ్యవహరించిందని అన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు హామీల పేరుతో కొత్త నాటకానికి తెరలేపారన్నారు. బీసీ ల ను ఓట్ల కోసం మాత్రమే వాడుకుంటున్నారని, వారికి న్యాయం చేద్దామని ఆలోచన కాంగ్రెస్‌కు లేదని మండిపడ్డారు. హడావిడిగా నోటిఫిషన్ ఇచ్చి, నామినేషన్ కొందరు వేసిన తరువాత స్టే వచ్చి ఎన్నికలు నిలుపుదల కావడం అవమాన కరమన్నారు. బీసీలకు రిజర్వేష న్లు పెంచాలని చాలా రాష్ట్రాలు ప్రయత్నాలు చేశాయని, చట్టబద్ధత లేకుండా రిజర్వేష న్లు ఎలా అమలు అవుతాయని సలహాదారులకు తెలియదా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటుబడి పోయిందని, గ్రామాల అభివృద్ధి ఎలా చేద్దామని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. బీసీలం దరిని మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందిందన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం అని, ప్రతి బీసీ బిడ్డ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్.దేవదాసు, మల్లికార్జున్, కిషోర్, రాజేందర్ గౌడ్, గిరీష్



తాండూరులో బీసీ సంఘం నేతల నిరసన

కొఠారి, వేణుగోపాల్, మల్లేశం, వెంకటేశం, పాండు తదితరులు పాల్గొన్నారు.

### తాండూరులో నిరసన

**తాండూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త :** బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకోవడం అగ్ర వర్ణాల కుట్రే అని జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. బీసీ రిజర్వేషన్‌లపై హైకోర్టు విధించిన స్టే ఆర్డర్‌కు వ్యతిరేకంగా శుక్రవారం తాండూరు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిసి నాయకులు నినాదాలు దద్దరిల్లిపోయాయి. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్‌లు అడ్డుకోవడం, హైకోర్టు ద్వారా స్టే ఇవ్వడం అగ్రవర్ణాల కుట్రలో భాగమని తీవ్రంగా విమర్శించారు. రాజ్యాధికారాలు అగ్రవర్ణాల చేతుల్లో ఉన్నంత కాలం బహుజనులు బానిసలుగానే చూస్తారని మండిపడ్డారు.

ఎమ్మెల్యే నుండి సీఎం వరకు ఎక్కువ శాతం అగ్రకులాలే పదవులు అనుభవిస్తుంటే.. కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్‌లను బీసీలకు కేటాయిస్తే ఓర్వలేక కోర్టును ఆశ్రయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను కేవలం స్వార్థ రాజకీయాల కోసం వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల సమస్యలపై నిజమైన నిబద్ధత ఉంటే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కోర్టులో బిసిలకు అనుకూలంగా ఇంప్లీడ్ పిటిషన్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షుకూర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి విజయలక్ష్మి, జగదీశ్వరీ, పెద్దేముల్ మండల అధ్యక్షురాలు శివలీల, సోషల్ మీడియా ఇంచార్జ్ బస్వరాజ్, వివిద మండలాల అధ్యక్షులు, వివిద సంఘాల నాయకులు నరేందర్, కృష్ణ, పరమేష్, రాము, పరమేష్, మంతటి రాజు, మల్కాపూర్ బాబు, యాసర్, టైలర్ రమేష్, జుంటుపల్లి వెంకట్, జావిద్, శివ తదితరులు పాల్గొన్నారు.



నిరసనలో పాల్గొన్న బిసి సంఘ నాయకులు

### షాబాద్‌లో బంద్ ప్రశాంతం

**షాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త :** బిసిలకు రాజకీయ రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు స్టే ఇవ్వడంపట్ల షాబాద్ లో బిసి సంఘాల నేతలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సేన రాష్ట్ర నాయకుడు బర్క కృష్ణ మాట్లాడుతూ బిసిలకు కల్పిస్తున్న రాజకీయ రిజర్వేషన్ విషయంలో హైకోర్టు స్టే విధించడం తీవ్ర నిరాశ గురి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మలి రవీందర్ స్వామి రాపోలు నర్సింలు రాము మాణయ్య రమేష్ చెన్నయ్య వెంకట్ యాదవ్ ఆంజనేయులు ఒగ్గు రాజు గోపాల్ దయాకర్ అజయ్ శ్రీశైలం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

**కొడంగల్ రూరల్, అక్టోబరు 10 (ప్రభాతవార్త):** కొడంగల్ మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి తులసి పంటలను పరిశీలించారు. శుక్రవారం వ్యవసాయ విస్తరణ అధికారి ఐసాక్ హెరాల్డ్, రైతులు శ్రీనివాస్, మోహన్, మోహన్‌రెడ్డి, రాములు, శ్రీకాంత్‌తో కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి, కంది, వరి పంటల్లో జిగురు అట్టలు (స్టిక్కి, పెరోమోన్) ట్రాప్స్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ విధానంతో పంటలపై కీటక దాడులను ముందుగానే గుర్తించవచ్చు అన్నారు. పంటలపై దాడి చేసే చీమలు, తెల్ల దోమలు, త్రిప్స్ లాంటి వాటిని ముందుగానే గుర్తించేందుకు దోహదపడుతుందన్నారు. రైతులు తప్పనిసరిగా ఈ విధానాన్ని ఉపయోగించడం ద్వారా పంటల్లో అధిక దిగుబడులను సాధించవచ్చు అన్నారు.

## ఏవోగా విజయచంద్ర

**షాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** షాబాద్ మండల వ్యవసాయ శాఖ అధికారిగా విజయచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నల్లగొండ జిల్లాలో పనిచేసిన విజయచంద్ర పదోన్నతిపై షాబాద్ మండలానికి వచ్చినట్టు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండి పూర్తిస్థాయి సేవలు అందజేస్తానని పేర్కొన్నారు.

## టెన్త్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి)

ఎంఈవో విద్యార్థులకు హితవు పలికారు. గురుకులానికి చెడ్డ పేరు ఆపాదించవద్దని సూచించారు.

**నేనూ హాస్టల్‌లోనే చదువుకుని ఈ స్థాయికి వచ్చా : నప్రిన్సిపల్**

వాస్తవాలు ఏవి దాచిపెట్టడం లేదని.. విద్యార్థులు వారి వ్యక్తిగత సమస్యలతో పొరపాటు పనులకు పాల్పడితే వాటిని గురుకులంపై పేరెంట్స్ కూడా ఆపాదించడం సరికాదని తెలిపారు. విద్యార్థులకు ఇక్కడ ఎంతో స్వేచ్ఛ ఉందన్నారు. వారికి సరైన సమయంలో భోజనం.. వసతి.. మంచి విద్య అందిస్తున్నామని వివరించారు. చదువుకోవటానికి ఆహ్లాదకరమైన వాతావరణం ఉందన్నారు. ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. తాను కూడా హాస్టల్‌లోనే చదువుకుని జీవితంలో ఉన్నత స్థానానికి రాణించానని, విద్యార్థుల మనోభావాలు తనతో స్వేచ్ఛగా పంచుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు వచ్చే విధంగా కష్టపడి చదుకోవాలని కోరారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భట్టు కిషన్‌రెడ్డి దంపతులు

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

**-ఎయంసి మాజీ చైర్మెన్ బికెఆర్**

**మాడ్గుల,అక్టోబరు10,ప్రభాతవార్త:** దైవచింతనతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని ఆమన్‌గల్లు మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్,మాడ్గుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు.కొల్కులపల్లి గ్రామపంచాయతి పరిధిలోని రాజీవ్ నగర్ తాండలో నూతనంగా నిర్మించిన తుల్జాభవాని ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలతో విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు ప్రారంభమయ్యాయి.ఈ ఆలయ నిర్మాణం మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డిదంపతులు తమ సొంత నిధులు 10 లక్షల రూపాయల విరాళంతో నిర్మిమించారు.తుల్జా భవానీమాత విగ్రహ ప్రతిష్ఠాపణోత్సవాలు శుక్రవారం నుండి 12వ తేది వరకు వైభవంగా నిర్వహించేందుకు ఆలయకమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.ఉత్సవాలలో భాగంగా ఈనెల 12న నిర్వహించే తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపణోత్సవాలలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల భక్తులు పెద్దఎత్తున పాల్గోనాలని పిలుపు నిచ్చారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో వార్షికోతవ వేడుకలు


కార్యక్రమంలో పాల్గొన్న మండల ఆర్యవైశ్య మహిళామూర్తులు

**యాచారం,అక్టోబర్10, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి ఓంకారేశ్వరాలయంలో ని కన్యకా పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ,గోవు పూజ, వ్యూహ్ వచనం, ఆచార్య బ్రహ్మజీ రుత్వికరణం, పంచగవ్య ప్రాశన, చండీవం నవగ్రహ రుద్ర గణపతి శ్రీ కన్యకా పరమేశ్వరి మూల మంత్ర మహోత్సవములు జరిపారు. అనంతరం పూర్ణాహుతి శిఖర కళాప్రోక్షణ అన్నప్రసాద్ విత్తన కార్యక్రమాల్లో నిర్వహించారు.

## నేటినుండి పెద్ద ఉమ్మెంతాల్‌లో తిరుమలనాథస్వామి ఉత్సవాలు

**పూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని పెద్దఉమ్మెంతాల్ గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలనాథస్వామివారి ఉత్సవాలు ఈ నెల 11వతేదీనుండి 14వతేది వరకు జరుగనున్నట్లు ఆలయ పీఠాధిపతులు వెంకటదాసులవారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.11వతేది శనివారం ఉదయం 11గంటలకు శ్రీ స్వామివారి ధ్వజారోహణం,పుణ్యావచనము,రాత్రి 10 గంటలకు ఎదుర్కోళ్లు ఉత్సవాలు జరుగుతాయన్నారు.12వతేదీ ఆదివారం రోజున రామక్రిష్ణశర్మ మార్గ దర్శకములో సామూహిక గీతాయజ్ఞం, సాయంత్రం 5గంటలకుశ్రీ ఎల్లకొండ విఠలయ్యపంతులుగారి రాకంచెర్ల సంకీర్తన పురస్కార ప్రధానోత్సవం తెల్లవారుఝామున 4గంటలకు శ్రీ స్వామివారి రథోత్సవము కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు.13వతేదీ సోమవారం రాత్రి 3గంటలకు శ్రీ స్వామివారి పూలవసంతోత్సవం,14వతేది మంగళవారం రాత్రి 11గంటలకు స్వామివారి రాజోపచార ఏకాంతసేవా(మానసపూజా) కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.ఇట్టి కార్యక్రమాల సమయానుకూలతను బట్టి ఉత్సవాల్లో పాల్గొన్న వివిధ గ్రామాలకు చెందిన భజన మండలీలకు శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించేందుకు అవకాశం ఉందన్నారు.ఇట్టి ఉత్సవాలకు వికారాబాద్,రంగారెడ్డి,మహబూబ్‌నగర్,సంగారెడ్డి తదితర జిల్లాలనుండి భక్తులు భారీఎత్తున హాజరై కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అయ్యప్ప ఆలయంలో బండలను పరిశీలించిన నాయకులు

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**

**నందిగామ ,అక్టోబర 10 ప్రభాతవార్త:** నందిగామ మండలం అయ్యప్ప స్వామి దేవాలయ సన్నిధిలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న మార్బుల్ పనులను శుక్రవారం నందిగామ గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు పరిశీలించారు. నందిగామ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ బిల్డింగ్ నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ఇటు ఆధ్యాత్మిక చింతనతో అయ్యప్ప స్వామి దేవాలయంలో మార్బుల్ వేయించడం పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జిల్లెల్ల బాల్ రెడ్డి, ఆలయ కోశాధికారి శ్రీకాంత్ గౌడ్, నందిగామ మాజీ సర్పంచ్ రామన్న, మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నరసింహులు, దార లింగం, నవపేట్ రవీందర్ గౌడ్, రంగపూర్ ఆకుల జ్ఞానేశ్వర్ తదితరులున్నారు.


అయ్యప్ప దేవాలయంలో మార్బుల్ పరిశీలిస్తున్న నాయకులు

## భవన నిర్మాణ కార్మికుడి మృతి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** భవన నిర్మాణ పనులు చేస్తున్న ఓమేస్త్రీ మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మేడ్చల్ జల్లా కీసర మండలం శ్రీనివాస్‌నగర్‌కాలనీకి చెందిన శివతి కనకయ్య (45) ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని ఆకృతి లేఔట్‌లో సత్యనారాయణ దగ్గర నిర్మాణ పనులు చేయడానికి ఉదయం 9 గంటలకు వచ్చాడు. ఉదయం 11 గంటలకు కనకయ్య అకస్మాత్తుగా అస్వస్థతకు గురై పక్కన కూర్చొని అపస్మారకస్థితిలో వెళ్లాడు. తోటి కార్మికులు గమనించి 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా వైద్య సిబ్బంది చేరుకొని పరిక్షించి కనకయ్య అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. దీంతో మృతుని కుమారుడు శేఖర్ తన తండ్రి అనారోగ్యంతో ఇతర కారణాలతో మృతిచెంది ఉండవచ్చని పోలీసులకు ఫిర్యాదు చేయగా శవాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు.

## రేపు అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన

**ఘట్‌కేసర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం అంబేద్కర్ జీవిత చరిత్ర నాటకం ప్రదర్శన ఉంటుందని షేడ్ స్వచ్చంధ సేవా సంస్థ అధ్యక్షులు కడప ఈశ్వర్ తెలిపారు. షేడ్ స్వచ్ఛంధ సేవా సంస్థ 25 సంవత్సరాల (సిల్వర్‌జూబ్లీ) సందర్భంగా ఈనెల 12న ఘట్‌కేసర్ పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని మండపంలో సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారితో "సంఘం చరణం గచ్ఛామీ" అంబేద్కర్ జీవిత చరిత్ర సాధించిన లక్ష్యాలపై పూర్తి చరిత్ర నాటకం ప్రదర్శించడం జరుగుతుందని ఈశ్వర్ తెలిపారు. షేడ్‌స్వచ్ఛంధ సేవా సంస్థ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ప్రదర్శన వీక్షించాలని ఆయన కోరారు.

## రేపే 2కే రన్

**ఇబ్రహీంపట్నం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ సమితి "చెట్టు అమ్మ" అనే స్వచ్ఛంద సంస్థ ఆదివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో 2కే రన్ నిర్వహిస్తున్నట్లు సంస్థ చైర్మన్ దండు సురేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, డ్రగ్స్ రహిత సమాజనిర్మాణం అదేవిదంగా సేంద్రియ దేశం నిర్మాణంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించడమే తమ 'చెట్టు అమ్మ" అనే స్వచ్ఛంద సంస్థ ధ్యేయమని అన్నారు. మత్తుపదార్థాల వినియోగం, సేంద్రియ దేశం నిర్మాణంపై యువతకు అవగాహన కల్పించాలని ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 2కే రన్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇబ్రహీంపట్నం దర్గా నుండి బిడియల్ రోడ్డు వరకు ఈ 2కే రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతిఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మరిన్నొ వివరాలకు ఫోన్ నెబర్ :- 8019090101 కు సంప్రదించి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వివరించారు.

# రూపాలు వేరైనా దైవం ఒక్కటే..

**షాద్ నగర్ గంజ్ వినాయకుడి వద్ద సంకష్టహర చతుర్దశి పూజలు..**

**షాద్‌నగర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** మనుషుల్లో కులాలు, మతాలు ఉండవచ్చు.. అందుకు అనుగుణంగా ఒక్కొక్కరూ ఒక్కొక్క రూపంలో దైవాన్ని పూజిస్తారు.. ఎవరు ఏ రూపంలో పూజించినా దేవుడు మాత్రం ఒక్కడే.. దైవానికి మతం లేదు.. మానవత్వం మాత్రమే ఉంటుంది.. దాన్ని ప్రతి మనిషి అలవర్చుకొని మతాలకు అతీతంగా జీవితాన్ని ముందుకు నడిపించాలని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కెపి) అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని గంజ్ లో గల గణపతి ఆలయం వద్ద శుక్రవారం సంకష్టహర చతుర్దశి పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు, అక్కడ గంజిలో పనిచేసే కార్మికులకు జర్నలిస్ట్ కేపీ అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడాన్ని మించిన సేవ మరొకటి లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణం కూడా చేపట్టారు. విశ్రాంత ఉద్యోగులు స్వరాజ్ బాబు, శివ నాగయ్య, మాణిక్యం తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాలలో జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, రాఘవేందర్ గౌడ్, సాయినాథ్ రెడ్డి, రవి, రమేష్, శ్రీకాంత్, తదితరులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా మాజీ వార్డ్ మెంబర్ చేగూరి వేణుగోపాల్.. అన్నదాత ఎండి ఖాజా పాషా (కేపీ) ఆశ్వీయుజ మాసం సంకష్ట హర చతుర్థి పూజలు వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు.


సంకష్టహర చతుర్థి వేడుకల్లో పాల్గొన్న భక్తులు

తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన,అభిషేకం నిర్వహించారు. ఈరోజు అన్నదాత ఎండి ఖాజా పాషా (కేపి). ఆలయ సభ్యులు అన్నదాత ఖాజా పాషా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన చేగూరి వేణుగోపాల్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మల గారి సత్యనారాయణ, 28వ వార్డు గాంధీనగర్ కాలనీ 28వ వార్డ్ మాజీ మెంబర్ చేగూరి వేణుగోపాల్, చిల్కమారి మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి, వన్నాడ వెంకటేష్ గౌడ్, అంతటి కోటిలింగం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం గౌడ్ (లడ్డు), శేరి శ్రీనివాస్ రెడ్డి, అమరలింగేశ్వర ప్రవీణ్, ఏ అభిలాష్, గంద్రాతి మహేష్, బిక్కు మల్ల శ్రీనివాస్, శ్రీధర్, సుదీప్ జాదవ్ దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, తాడిశెట్టి ప్రకాష్,గోవింద్, మహావీర్, రాజేష్ మాలాని, ఆలయ పూజారి ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం

**32 మంది ప్రతిభావంతులైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సత్కారం**

**యాచారం,అక్టోబర్10, ప్రభాతవార్త:** యాచారం మండల కేంద్రం లోని సాయి శరణం గార్డెన్ లో శుక్రవారం మండల విద్యాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 32 మంది ప్రతిభావంతులైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సత్కారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఇఒ పాండురంగారెడ్డి మాటా్లడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తున్నారు.వారి కృషి వల్లే విద్యార్థుల భవిష్యత్తు బలపడు తుంది. ప్రతి ఉపాధ్యాయుడు తమ పాఠశాల స్థాయిలో విద్యా నాణ్యత పెంపొందించడానికి కృషి చేయాలని,ఈ అవార్డు వారిలో మరింత బాధ్యతను పెంచి విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దాలి అని ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు మెమెంటోలు అంద జేశారు.కార్యక్రమంలో యాచారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహ, మేడిపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ, చింతపట్ల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దేవి, మండలంలోని గెజిటెడ్ హెడ్మాస్టర్లు అదేవిధంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు తిరుమలేష్ గౌడ్, యాదగిరి, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు అంజయ్య , ధనరాజ్, ఎస్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు బాలకృష్ణ, లింగయ్య, తాపస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వీజ్నెదర్ రెడ్డి, మల్లేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు. విజేతలకు ప్రశంసాపత్రాల గుర్తింపు చిహ్నాలు అందజేశారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు

# జాతీయ తపాలా దినోత్సవ వేడుకల్లో ఉద్యోగులకు సన్మానం



పోస్టల్ ఉద్యోగులను శాలువా కప్పి సత్కరిస్తున్న సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 10, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాద్రి టౌన్‌షిప్‌లోని పోస్ట్ ఆఫీస్‌లో పనిచేస్తున్న పోస్టల్ ఉద్యోగులను సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. జాతీయ తపాలా దినోత్సవం పురస్కరించుకుని పోస్టల్ ఉద్యోగులు బిపిఎం. నంద కిషోర్,పోస్ట్‌మెన్‌లు జితేందర్, సౌజన్యలు ఎండనక, వాననక ప్రతిక్షణం ప్రజలకు సమాచారం అందిస్తున్న ఉద్యోగులను సన్మానించినట్లు తెలిపారు. పోస్టల్ ఉద్యోగుల సేవలను కొని యాడారు. దాదాపు 150 సంవత్సరాల నుండి ఇండియా పోస్టల్ శాఖ ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని నిలదొక్కుతుందని అన్నారు. లక్షాలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తూ ప్రజలకు పలు రకాల సేవలు అందిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, ఎం. రాజనర్సు, సర్జిత్ సింగ్, బంగారి మల్లయ్య, సత్యనారాయణ, ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెడిసిటి వైద్య కళాశాలలో స్నాతకోత్సవం

**మేడ్చల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** మేడ్చల్ మండల పరిధి ఘన్‌పూర్ గ్రామంలోని మెడిసిటి వైద్య కళాశాలలో 2019 బ్యాచ్ స్నాతకోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

కరికులం కింద పట్టభద్రులైన తొలి బ్యాచ్ కావడం విశేషం. కార్యక్రమానికి బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సీఈఓ డాక్టర్ కె. కృష్ణయ్య ప్రధాన అతిథిగా హాజరయ్యారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ నైతికత, కరుణ, సేవా భావం వైద్య వృత్తిలో అత్యంత ప్రధానమని సూచించారు. వైద్యుల పట్ల రోగులకు నమ్మకం పోగొట్టకుండా సేవలు అందించాలని తెలిపారు. ఈ వృత్తికి డబ్బే ప్రమాణికం కాదని, చట్టబద్ధత అని చెప్పారు.అనంతరం వేదికపై ఉన్న ప్రముఖులు విద్యార్థులకు పట్టాలు, సర్టిఫికెట్లు అందజేశారు.డా. శరణ్, డా. సాక్షి , డా. నికితా, డా. యశ్వంత్, డా. ఈశ్వర్య, డా. ఆకాంక్షలకు బంగారు పతకాలు అందజేయగా,డా. సాక్షి బ్యాచ్ ఉత్తమ విద్యార్థిగా ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రసిడెంట్ ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ దేవేంద్ర సింగ్ నేగి, ప్రొఫెసర్ ఈనాక్షి , కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, విద్యార్థులు, తల్లిదండ్రులు, జూనియర్



ప్రముఖుల చేతుల మీదుగా పథకాలను అందుకుంటు్న ఉత్తమ విద్యార్థి

# చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి**

**షాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించి పేరు ప్రఖ్యాతలు సాధించాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పి ఆర్ ఆర్ స్టేడియంలో ఏ ఎమ్ ఆర్ ట్రస్ట్ స్పాన్సర్ చేసిన 69వ మండల స్థాయి క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ తో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. కోకో, కబాడీ, వాలీబాల్ విద్యార్థినీ, విద్యార్థుల జూనియర్, సీనియర్ స్థాయి విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. క్రీడా పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేటు 15 పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థినిలు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో తమ ప్రతిభను కనబరిచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఉత్సాహమున్న ప్రతి విద్యార్థికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. అలాగే పాఠశాలలో సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచులు నర్సింలు, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్, లింగం, నాయకులు సుభాష్ రెడ్డి, రాహుల్, కిషోర్, గౌరేశ్వర, రఫిక్, సూర్య, శ్రీనివాస్, శేఖర్, మాధవ్ రెడ్డి, సాయి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న మధుసూదన్‌రెడ్డి



## మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టిని సారించండి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న షాద్‌నగర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిని పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాల రూపకల్పనతో పూర్తి చేయాలని దీనికి సంబంధించి ఎన్ని నిధులైన ప్రభుత్వం వెచ్చించడానికి సిద్ధంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి తదితర మున్సిపల్ అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఏ నిధుల ద్వారా 10 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కొత్త కాలనీలు తదితర ప్రాంతాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని నూతన కాలనీలకు సిసి రోడ్లు డ్రైనేజీకి సంబంధించిన పనులతో పాటు విద్యుత్ తదితర అంశాల విషయంలో ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. హెచ్ఎండిఏ నిధులు 10 కోట్ల రూపాయలు ద్వారా కొత్త కాలనీలలో అవసరమైన మేరకు చర్యలు చేపట్టి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చిస్తుందని అనేక దశలవారీగా నిధులను విడుదల చేసి పట్టణ ప్రగతికి కృషి చేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీలో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి అవంతరాలు ఇబ్బందులు తల్లితండ్రు తమ శక్తివంతన లేకుండా సిబ్బంది సహకారంతో పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలను పాటిస్తూ కొత్త కాలనీలలో కూడా అభివృద్ధిపై దృష్టి పెడతామని అక్కడ తీసుకోవాల్సిన చర్యలను త్వరలోనే అధికారులు చేపడతారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులు ఉన్నారు.

## నేరాల నియంత్రణ సిసి కెమెరాలతోనే సాధ్యం

**మాజీ డిప్యూటీ సర్పంచ్ నీల లావణ్య పాండు**


గ్రామంలో సిసి ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**కేశంపేట అక్టోబర్ 10 ప్రభాతవార్త:** నేరాల నియంత్రణ కోసమే గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని బొదునంపల్లి గ్రామ తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్ నీల లావణ్య పాండు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామంలో నేరాలు నియం త్రణలో ఉండేందుకు సొంత డబ్బులతో సిసి కెమెరాలు ఏర్పాటు ఏ ర్పాటు చేయించామని పాండు అన్నారు. సొంత డబ్బులతో గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయించిన లావణ్య పాండుకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎన్నమ్ లింగారెడ్డి, కానిస్టేబుల్ అశోక్ రెడ్డి, గ్రామస్తులు చాకలి మల్లేష్, మహేష్, శ్రీకాంత్, రవీందర్ రెడ్డి, సాయిలు, యాదయ్య,నరసింహ, కృష్ణయ్య,నరసింహ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై ఆరోపణలు సరికాదు

**మాజిసర్పంచ్ చాపలవెంకటయ్య**


యంపిడిఓకు వినతి రాకొండ గ్రామస్తులు

**దోమ.సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీలో సక్రమంగా విదులు నిర్వహిస్తున్న పంచాయతీకార్యదర్శిపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరికాదని రాకొండ గ్రామము మాజిసర్పంచ్ చాపలవెంకటయ్య గ్రామస్తులు తెలిపారు.రాకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్‌పై గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అనవసరమైన ఆరోపణలు చేశారని తెలిపారు.ఈ విషయంపై ఆయన ఎలాంటి తప్పు చేయలేదని శుక్రవారం నాడు దోమ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్యామాకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాకొండ గ్రామములో పంచాయతీ కార్యదర్శి రవికుమార్ సక్రమంగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ నిదులు దుర్వినియోగం కాకుండ చూసిన కార్యదర్శి రవికుమార్‌పై గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రెండు రోజుల క్రితం ఆయనపై తప్పుడు నిందవేసి దోమ యంపిడిఓకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై ఆయన ఎలాంటి తప్పు చేయలేదని ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమములో చాపల లక్ష్మయ్య ,మాజిఉపసర్పంచ్ కొత్తజంగయ్య, చాపలశ్రీనివాస్,కొత్త చంద్రయ్య ,బండివెంకటయ్య, కొత్తఅంజిలయ్య,బండి శ్రీనివాస్,మజ్జిగమహేశ్, కావలిలక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల మనోభావాలు దెబ్బతీయద్దు

**మైపతి అరుణ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలి**

**కుల్కచర్ల, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** గిరిజన జాతిపై అసభ్యంగా మాట్లాడిన నైపతి అరుణ్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అ న్నారు.శుక్రవారం కుల్కచర్ల మండలం గిరిజన విద్యార్థి సం ఘం ఆధ్వర్యంలో లంబాడీలు కించపరిచి మాట్లాడిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ పై చట్టరిత చర్యలు తీసుకోవాలని కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చబడ్డా లంబాడీలు కించపరుస్తూ వారి యొక్క మనోభావాల ు దెబ్బతీస్తూ ఆడబిడ్డలు సైతం లెక్కచేయకుండా భద్రా చలం ఆత్మగౌరవ సభలో హేళన చేస్తూ మాట్లాడటం చాలా దుర్మార్గమని లంబాడీల ఆత్మగౌరానికి భంగం కలిగించిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ పై చట్టరీత్యా చర్యలు తీసు కోవాలని లేనియెడల రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళనలు రాస్తారోకోలు నిర్వహిస్తామని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ రాథోడ్, జివిఎస్ కుల్కచర్ల మండలం అధ్యక్షులు నేనావత్ ప్రకాష్ నాయక్, జివిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు